# తెలంగాణ ప్రభుత్వం
## దేవాదాయ ధర్మాదాయ శాఖ,
## భజంత్రీల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానము

**నోటిఫికేషన్ నెం. F1/521/2017 , తేదీ :14. 09.2019**

దేవాదాయ శాఖ అద్వర్యములో రాష్ట్రంలోని వివిధ దేవాలయాలలో భజంత్రీల నియామకం కొరకు ఈ క్రింద పేర్కొనబడిన 44 పోస్టుల (డోలు, సన్నాయి, శృతి మరియు తాళం ) కొరకు దరఖాస్తులు కోరడమైనది.

| | డోలు | సన్నాయి | శృతి | తాళం |
|---|---|---|---|---|
| **ఖాళీల సంఖ్య** | 13 | 18 | 09 | 04 |

దరఖాస్తు దారులు పూర్తి చేసిన దరఖాస్తులు, కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, బొగ్గులకుంట, తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం – 500001 కు తేది: **15 .10.2019** లోగా చేరేలా పంపాలి.

**గమనిక:** దరఖాస్తుదారులు పూర్తి వివరముల కొరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ వెబ్-సైట్ www.endowments.ts.nic.in ను చూడగలరు లేదా ఉప కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ మరియు వరంగల్ కార్యాలయాలు లేదా జిల్లాల సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయాలలో సంప్రదించగలరు.

పైన సూచించబడిన website నుండి దరఖాస్తు ఫారము డౌన్లోడ్ చేసుకోగలరు.

**దరఖాస్తుదారులు ఈ క్రింది అంశాలలో సర్టిఫికెట్స్ కలిగి ఉండాలి.**

1. పై పోస్టులకు గాను ఏదేని సంబంధిత వాయిద్యములో కమీషనర్ చే గుర్తింపు పొందిన సంస్థల నుండి సంబంధిత కళా నైపుణ్యంలో సర్టిఫికేట్ కలిగి ఉండవలెను .
2. సంభందిత వాయిద్య నైపుణ్యం లో డిప్లొమా కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును .
3. హిందూ ధర్మానికి నిబద్ధతవున్న వ్యక్తులు మాత్రమే దరఖాస్తు చేయగలరు .
4. అభ్యర్థులు నోటిఫికేషన్ తేది నాటికి 18 సంవత్సరాలు వయోపరిమితి పూర్తి అయి 38 సంవత్సరాలు పైబడి ఉండకూడదు. 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చిదివిన స్కూలు ధృవీకరణ పత్రములు లేదా సంబంధిత అధికారిచే జారీచేయబడిన స్థానికత ధృవీకరణ పత్రములు గత 7 సంవత్సరములవి సమర్పించవలెను.

:2 :

దరఖాస్తుదారుడు పైన పొందుపరచిన సర్టిఫికెట్స్, వయసు ధృవీకరణకు సంభంధించిన సర్టిఫికెట్ మరియు (2) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి పూర్తి చేసిన దరఖాస్తులు, కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, బొగ్గులకుంట, తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం – 500 001 కు **తేది: 15.10.2019** లోగా చేరేలా పంపాలి.

పైన సూచించిన తేది తర్వాత వచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడతాయి.

కవరుపై దరఖాస్తుదారుని చిరునామా (ఫోన్ నంబర్ మరియు ఇ-మెయిల్ ఐ.డి. కల్గియున్న పక్షములో అట్టి వివరములను) తప్పని సరిగా పొందుపరచవలెను. ప్రతి పోస్టుకు విడిగా దరఖాస్తు చేసుకోవలేను. అసంపూర్ణ మరియు ఆలస్యమైన దరఖాస్తులు స్వీకరింపబడవు.

పాలనారీత్యా సెలెక్షన్లను వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు దేవాదాయ శాఖకు సర్వ హక్కులు ఉంటాయి. అంతేకాక, పైన సూచించిన ఖాళీలు కార్యనిర్వహణ కారణాల వల్ల ఎంపిక సమయం నాటికి పెరగవచ్చు లేదా తగ్గవచ్చు.

నియామకం కాబడిన భజంత్రీలు (డోలు, సన్నాయి, శృతి మరియు తాళం ) ఆయా దేవస్థానములలో నియామకం అనంతరం ఇతర దేవాలయాలకు ఎటువంటి మార్పులు కోరరాదు, ఇతర దేవాలయాలకు ఎటువంటి మార్పులు చేయబడవని గమనించగలరు.

సం .// వి .అనిల్ కుమార్
కమిషనర్

ఇ. శ్రీనివాస్ రావు 14-09-2019
ఇ .శ్రీనివాస్ రావు
అడిషనల్ కమిషనర్

# తెలంగాణ ప్రభుత్వం

# దేవాదాయ ధర్మాదాయశాఖ,

# కమీషనర్ వారి కార్యలయం ,హైదరబాద్

## డోలు ,సన్నాయి ,శృతి మరియు తాళం నియామక ధరఖాస్తు

**ధరఖాస్తుదారుని పూర్తి వివరములు**

1. అభ్యర్థి పూర్తి పేరు : ______________________

2. తండ్రి పేరు : ______________________

3. వయస్సు మరియు పుట్టిన తేదీ : ______________________

4. జన్మస్థలం ; ______________________

5. పూర్తి చిరునామా :

(సంభందిత రుజువుతో అనగా ఆదార్ కార్డ్ ,

పాస్ పోర్ట్ ,ఎలక్షన్ కమిషన్ కార్డ్ మరియు

ఇతర ప్రభుత్వ సంస్థలు జారీచేసిన గుర్తింపు పత్రము)

6. విద్యార్హత : ______________________

7. ధరఖాస్తు చేసిన పోస్టు వివరములు : ______________________

8. మోబైల్ నెం : ______________________

9. ఇమేయిలు ఐడి : ______________________

10. తేది: ______________________

**సూచన :** సంభదిత నకలు పత్రములు మరియు రెండు పాస్ పోర్ట్ ఫోటోలు జతపరచవలెను .

**అభ్యర్థి సంతకం**